# విశాలాంధ్ర

ఏలూరు
పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 10 మే 2024 8 పేజీలు


## 11 నుండి 144 సెక్షన్ అమలు

**విశాలాంధ్ర - కాజులూరు :** సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించేందుకు, స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా పోలింగ్‌ను నిర్వహించేందుకై, సంఘ వ్యతి రేక శక్తుల జోక్యాన్ని అరికట్ట దానికి ఈనెల 11వ తేదీ నుండి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందనే నోటిఫికేషన్ ఉత్తర్వులను ఎన్నికల సంఘం జారీ చేసిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిషేధాజ్ఞలను అమలు చేస్తోందన్నారు. కోనసీమ జిల్లాలో సెక్షన్ 144(2) సిఆర్. పిసి కింద ఐదుగురు ▶మిగతా 2లో..

## ప్రచారాలకు రేపు చివరిరోజు

**విశాలాంధ్ర - తూర్పుగోదావరి :** సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి మే 13 సోమవారం పోలింగు రోజును పురస్కరించుకుని ఎన్నికల పోటీలో నిలిచే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మే 11 శనివారం సాయంత్రం 6.00 గంటలు దాటిన తర్వాత ఎలాంటి ప్రచారాలు, సభలు, ▶మిగతా 2లో..

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

### సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

**విశాలాంధ్ర-ఏలూరు:** సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమి విజయం సాధిస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. గురువారం నగరంలోని అశోక్ నగర్, చాణిక్య పురి కాలనీ, లంకపేటతో పాటు పలు ప్రాంతాలలో ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ మతతత్వ ఎజెండాతో దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మోడీ మరోసారి ఎన్నికలలో గెలవడానికి వివిధ మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా మోడీకి, బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. దేశంలో ప్రజా స్వామ్యం, లౌకికవాదం కొనసాగాలంటే బిజెపిని ఓడించక తప్పదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ విధ్వంసక పాలన సాగిస్తు న్నారని ధ్వజమెత్తారు. పాలకుల విధానాలతో ప్రశ్నించిన ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేస్తూ అరాచకం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఏలూరు నగరంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా తిష్ట వేశాయన్నారు. గత ప్రభుత్వంలో టిడ్కో 70 శాతం పూర్తి అయ్యి లబ్ధిదారులకు అందజేయని కారణంగా నిరుపయోగంగా పడి ఉన్నాయని విమర్శిం చారు. సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వర రావుకు కంకి కొడవలి గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎం నగర కార్యదర్శి పళ్లెం కిషోర్ మాట్లాడుతూ ▶మిగతా 3లో..



## ఏలూరు బార్ అసోసియేషన్ వైసీపీకే మద్దతు

**విశాలాంధ్ర - ఏలూరు:** స్థానిక ఏలూరు బార్ అసోసియేషన్ వైసీపీ లీగల్ సెల్ వారి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా బార్ అసోసియేషన్ మీటింగ్ హాలులో ఏలూరు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అభినేని విజయ్ కుమార్ అధ్యక్షతన న్యాయ వాదుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ ఏలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), ఏలూరు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కారుమూరు సునీల్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి లా నేస్తం ప్రవేశపెట్టి జూనియర్ లాయర్ల అభ్యున్నతి కోసం ఎంతో సహాయపడ్డారని అన్నారు. టిడిపిని ఎన్నికలలో తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఏలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, పార్లమెంటు అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ నెంబర్, ఏలూరు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, బి.వి. కృష్ణారెడ్డి, వైయస్సార్సీపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు పితాని దుర్గాప్రసాద్, లీగల్ సెల్ కార్యదర్శి చిన్నం సుధీర్, ఏలూరు జిల్లా బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పిడి ప్రసాద్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాబాయి దేశ్ ముఖ్ వర్ధంతి

**విశాలాంధ్ర -భీమవరం:** మహిళాభ్యున్నతికి దుర్గాబాయి దేశ్ ముఖ్ ఎంతగానో కృషి చేశారని, సంఘ సంస్కర్తగా ఆమె అందరి హృదయాల్లో నిలిచి ఉంటారని డిఎన్నార్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శాంతకుమారి అన్నారు. కళాశాల గ్రంథాలయంలో దుర్గాబాయి దేశ్ ముఖ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేక సదనాలను నిర్మించి వారి సాధికారతకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, గ్రంధపాలకులు ఎం.వెంకట్, ఎం.శిరీష, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విశాలాంధ్ర - పాలకోడేరు :** పాలకోడేరు మండలంలోని గోరగనమూడి, మొగల్లు, గొల్లలకోడేరు 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఉంటుందని భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫీర్ అహ్మద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని విస్సా కోడేరు, పెన్నాడ, గోరగనమూడి శృంగ వృక్షం, వేంద్ర, కొండేపూడి, మొగల్లు, కోరుకొల్లు, గరగపర్రు, గొల్లలకోడేరు, కుముదవల్లి గ్రామాలలో విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

## 12, 13 తేదీల్లో పత్రికా ప్రకటనలపై ముందస్తు అనుమతి తీసుకోవాలి

**విశాలాంధ్ర-ఏలూరు :** ఈనెల 12,13 తేదీల్లో పోలింగ్ రోజు, పోలింగ్ ముందురోజు పత్రికల్లో వేసే ప్రకటనలకు పోటీచేసే అభ్యర్థులు రెండు రోజులు ముందుగా యం.సి.యం.సి. అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. పత్రికల యాజమాన్యాలు కూడా సదరు యం.సి. యం.సి. ధృవీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికల్లో రాజకీయ పార్టీల, అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించ రాదని కోరారు. పోటీచేసే అభ్యర్థి, పార్టీతరపున వేరొక సంస్థ లేదా వేరే వ్యక్తి ఇచ్చే వాటికి కూడా ఇది వర్తిస్తుందని తెలిపారు.

## విధి నిర్వహణలో సవాళ్లపై అవగాహన

**విశాలాంధ్ర -భీమవరం టౌన్ :** తమ విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఏ విధంగా అధిరోహించాలో తెలుసుకుంటే ముందుకు వెళ్లగలమని, జిల్లా ఎస్.పి అజిత వేజెండ్ల ట్రైనీ ఐపీఎస్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాల యంలో సార్వత్రిక ఎన్నికల విధుల నిమి త్తం రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయ ఉత్తర్వుల మేరకు హైదరాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ నందు శిక్షణలో వున్న ట్రైనీ ఐపిఎస్ పోలీసు అధికారులు పశ్చిమగోదావరి జిల్లా ఎస్.పి. వేజెండ్లకు రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె పశ్చిమ గోదావరి జిల్లా భౌగోళిక, రాజకీయ, సామాజిక పరమైన అంశాలను వివరించి ఈ ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహించే పోలీసు విధుల్లో మీరంతా స్వయంగా పాల్గొని నేర్చుకొనే అనేక అంశాలు భవిష్యత్తు ఉద్యోగ నిర్వహణలో తోడ్పడగలవని వారికి ఉపదేశించారు. అనంతరం వీరిని జిల్లాలోని ఉన్న సబ్ డివిజన్లో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు.

## సెక్షన్ అమలు

(1వ పేజీ తరువాయి)

లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుంపుగా ఏర్పడకుండా నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. కాల్పుల ఆయుధాలు ఏదైనా ఇతర ఆయుధాలు, మొదలైన వాటిని తీసుకెళ్లడాన్ని నిషేధం చారన్నారు. పోలింగ్ అనంతరం సంబంధిత పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను, ఎన్నికల మెటీరియల్‌ను సురక్షితంగా చేర్చాలన్నారు. స్ట్రాంగ్ రూములకు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు నిర్దేశిత దూరంలో మాత్రమే పార్టీ కార్యకర్తలు ఉండేలా, ఎటువంటి పార్టీ జెండాలు, గుర్తులు ఉండ కుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించేలా చూడాలన్నారు. కోనసీమ జిల్లా పరిధిలోని పార్లమెంట్ సభకు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సాధారణ ఎన్నికల కోసం నియమించబడిన అన్ని పోలింగ్ కేంద్రాలలో 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ముగిసే ముందు 48 గంటలలోపు బహిరంగ సభలు, ఊరేగింపులు అన్ని రకాల ప్రచారాలు నిషేధించబడ్డాయన్నారు. ఈ ఆదేశాలు ఈనెల 11వ తేదీ నుండి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అమల్లో ఉంటాయని ఆయన ప్రకటనలో స్పష్టం చేశారు.

## చివరి రోజు

(1వ పేజీ తరువాయి)

ర్యాలీలు నిర్వహించడానికి వీలు లేదని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె. మాధవీలత గురువారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పోలింగు రోజున పోలింగు ముగిసే సమయానికి 48 గంటల ముందు ఎన్నికల ప్రచారాలు నిర్వహించరాదని తెలిపారు. **పత్రికల్లో ప్రకటనకు అనుమతి తప్పనిసరి:** మే 12, 13 తేదీల్లో పత్రికల్లో ఇచ్చే ప్రకటనలకు సంబంధించి 48 గంటల ముందుగా ఆయా ప్రకటనల వివరాలతో ఎమ్ సి ఎమ్‌సి కమిటీ దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలని జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత తెలియ చేశారు. జిల్లా కలెక్టరేట్, జిల్లా ఎన్నికల అధికారి, బొమ్మురు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ)ని సంప్రదించి దరఖాస్తులు అందజేసి వారికి కావలసిన అనుమతులు ముందస్తుగా పొందాలని తెలియ చేశారు.

### Format C-1

(for candidate to publish in News Papers,TV)

This may be published in Newspapers and TV form the day following the last date for withdrawal of candidature and upto two days beforethe date of poll

**Declaration about criminal cases**

(As the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (PublicInterest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate: **ANKEM SEETARAM**

Name of political party : **INDIAN NATIONAL CONGRESS**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ASSEMBLY ELECTIONS 2024**

Name of Constituency : **59- BHIMAVARAM ASSEMBLY CONSTITUENCY**

I, **ANKEM SEETARAM** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No | Name of the Court | CaseNo. and dated | Status of case (s) | Section (s) of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | 3rd Addl. Chief Metropolitan, Vijayawada | C.C. No. 2971/2018 29.05.2018 | L.E. 1 to 3 Summons stage and date of hearing 29.05.2024 | 143, 149, 290 & 341 of I.P.C, r/w 149 and sec 32 of Police Act |

(B) Details about cases of conviction for criminal offences

| SL. no. | Name of Court & date (s) oforder (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | | NOT APPLICABLE | |

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**ANKEM SEETARAM**

**59- BHIMAVARAM ASSEMBLY CONSTITUENCY**

### Format C-1

**(for candidate to publish in Newspapers,TV)**

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : AbbayaChowdary Kothari

Name of political party : Yuvajana Sramika Rythu Congress Party

Name of Election: General Election - 2024

Name of Constituency: 64-Denduluru

I **AbbayaChowdary Kothari**, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) PENDING CRIMINAL CASES

| S.No. | Name of Court | Case No. & Dated | Status of Cases | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Under Investigation | Cr.No.197/2018 | U/I | 341,323,506r/w 34IPC Wrongful restraint, voluntary causing hurt, intimidation, common intention |
| 2 | Under Investigation | Cr.N0.30/2024 | U/I | 324 r/w 34 IPC Voluntarily causing hurt by dangerous weapon or meansacts done by several persons in furtherance of common intention |

(B) Details about cases of conviction for criminal offences

| S.No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Nil | Nil | Not Applicable |
| 2 | Nil | Nil | Not Applicable |

**KOTARU ABBAYYA CHOWDARY**

64 - Denuduluru Assembly

YSRCP Assembly Member

## దూలం నాగేశ్వరరావును గెలిపించండి

**విశాలాంధ్ర - కైకలూరు :** రానున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారానికి కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు పెద్ద కోడలు దూలం అనుపమ కైకలూరులోని బైపాస్ రోడ్ లో వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుపమ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడవి వెంకట కృష్ణ, నిమ్మల సాయి, షేక్ రఫీ, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌కు ట్రైనీ ఐపిఎస్ అధికారులు

**విశాలాంధ్ర-ఏలూరు:** ఇండియన్ పోలీస్ శిక్షణ పొందుతున్న 9 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు గురువారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేది సమీపిస్తున్న సందర్భంలో రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం ఉత్తర్వుల మేరకు జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణలో ఉన్న ట్రైనీ ఐపిఎస్ అధికారులు ఎన్నికల విధులు జిల్లాలో నిర్వహించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికల నిర్వహణలో క్షేత్రస్థాయిలో నేర్చుకొనే అనేక అంశాలు భవిష్యత్ ఉద్యోగ నిర్వహణలో తోడ్పడగలవని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబం ధించి ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రా, రాయలసీమ, ప్రాంతాలకు సంబంధించి పలు అంశాలను వారికి వివరించారు. మోడల్ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు, ఎన్నికల్లో ఓటర్లను ఏ విధంగా ప్రలోభాలకు గురిచేస్తారో అనే విషయాలను వివరించారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీమ్ ల పనితీరు, ఎన్నికల ప్రచారానికి అనుమతుల పనితీరును పర్యవేక్షిం చడం, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లాలో తీసుకుంటున్న చర్యలను వారికి వివరించారు.

## గెలిపించండి (1వ పేజీ తరువాయి)

కార్పొరేట్ శక్తులు లాభాలు దండుకోవ డానికి మోడీ సహకారం అందిస్తున్నా రని విమర్శిం చారు. దేశ సంపదను లూటీ చేసి ధనికులను మరింత ధనికులను చేస్తున్నారని, పేదలు మరింత పేదలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి అనుసరిస్తున్న విధానాల వల్ల దేశం తిరోగమ నంలో ఉందన్నారు. ఏలూరు నగర సమస్యల పరిష్కారం కోసం సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావుకు కంకి కొడవలి గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీపీఐ ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ మెజారిటీగా ఉన్న హిందువుల ఓట్లు పొందటానికి మత ఘర్షణలు సృష్టిస్తున్నా రని దేశ ఐక్యతకు, సమగ్రతకు తీవ్ర ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ అసమర్ధ పాలన చేస్తున్నారని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు జగన్ విధానాల పట్ల ఆగ్రహంగా ఉన్నారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, పశ్చిమగోదావరి జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, ఉపాధ్యక్షురాలు మావూరి విజయ, సహాయ కార్యదర్శి గొర్లి స్వాతి, సిపిఐ నాయకులు బళ్ల కనకదుర్గారావు, గేదెల నాగేశ్వరరావు, ఉప్పులూరి లక్ష్మి, సిపిఎం నాయకులు మంచెల్ల ఇస్సాకు, శారద తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి సిటీలో వైసీపీ విజయం ఖాయం

**విశాలాంధ్ర - రాజమహేంద్రవరం:** రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం రెపరెపలాడబోతోందని, ప్రజల నాడిని గ్రహించే ఈ విషయం చెబుతున్నానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీకాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. గురువారం నగరంలోని హోటల్ షెల్టాన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సిట్టింగ్ ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పలువురు పార్టీ ప్రముఖులతో కలిసి సుబ్ర హ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో వైసీపీ గెలవడంతో పాటు ఎవరూ ఊహించని మెజారిటీని భరత్‌కు ఈ నగర ప్రజలు అందివ్వబోతున్నారని జోస్యం చెప్పారు.

**పార్టీకి ఎవరూ దూరంగా లేరు: ఎంపీ భరత్..**

ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నట్టుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎవరూ దూరంగా లేరని, ప్రతీ ఒక్కరూ నిజా యితీగా పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా ఎవరికి వారు పనిచేస్తున్నారని ఎంపీ భరత్ తెలిపారు. ఈ సమావేశంలో రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, బీసీ ఉభయ తెలుగు రాష్ట్రాల జేసీసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, నందెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


**FORMAT C-1**

**DECLARATION ABOUT CRIMINAL CASES:**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **Adabala Siva, S/o. Suryaprakasa Rao,** R/o. Mission Hospital Road, Bhimavaram, West Godavari District.

Name of Political party : **Independent**

Name of Election : **General Election to the House of People. (Parliament 2024)**

Name of Constituency : **09 Narsapuram Parlimentary constituency.**

I, **Adabala Siva,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal anticedents.

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of cases(s) | Section(s) of Acts concerned the brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | 3rd Additional Metro Politan Magistrate court, Vijayawada | FIR No. 583/2019 of Satyanarayanapuram Police station, (C.C.No.176/2019). Dt.23-03-2019 | Trial is pending | U/s 353, 341, 290, 188 R/w 149 of IPC and Sec.32 of Police Act. |
| 2 | 3rd Additional chief Metro Politan Magistrate court, Vijayawada | FIR No. 317/2018 of Governorpeta Police station, Vijayawada (C.C.No.578/2019). Dt.30-03-2019 | Trial is pending | U/s 341, 353, 188 R/w 143 R/w 149 of IPC |

**Sd/- Adabala Siva**



**Format C-1**

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **NALLI RAJESH**

Name of political party: **INDEPENDENT**

Name of Election: **GENERAL ASSEMBLY ELECTIONS 2024**

*Name of Constituency: **57 - PALAKOLLU ASSEMBLY CONSTITUENCY & 9 NARASAPURAM LOK SABHA CONSTITUENCY**

**I NALLI RAJESH,**

a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and Brief Description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Palakol Judicial First Class Magistrate Court | F.I.R.No.10/ 2017 Palakol Rural P.S. C.C.No. 180/ 2018 | Pending | 341, 506, 153(A), 149, Section7(1) Criminal Amendment Act |
| 2 | Palakol Judicial First Class Magistrate Court | F.I.R.No.111/ 2018 Palakol Town P.S. C.C.No. 13/ 2020 | Pending | 143, 448, 353, And r/w 341PC |
| 3 | Attili Police Station | F.I.R.No.105/ 2017 | Pending | Under Section 143, 332, and 149 IPC |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date(s) of Orders | Description of Offence(s) & Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| | | NOT APPLICABLE | |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, & MPs mention the election concerned in place of name of constituency.

**(NALLI RAJESH)**

## దేశ రక్షణ కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర – నిడమర్రు: దేశ రక్షణ కోసం ఇండియా కూటమి ఉంగుటూరు నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాతపాటి హరికుమార్ రాజును గెలిపించాలని కోరుతూ నిడమర్రు మండలంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిడమర్రు భువనపల్లి, చానమిల్లి, తోకలపల్లి పలు గ్రామాలలో పర్యటించారు. అభ్యర్థి హరికుమార్ రాజు, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు, మండల పలు గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. మధ్య మధ్యన రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఈ దేశానికి రక్షణ అని అన్నారు. ముందుగా నిడమర్రు ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో హరి కుమార్ రాజ్ మాట్లాడుతూ దేశాన్ని రక్షించుకోవడం కోసం బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు, పిచ్చేటి నరసింహమూర్తి, ఎం. పెంటారావు. జె. చంద్రశేఖర్, బి. చిట్టిబాబు. వెలగలేటి మోహన. గుత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నియోజక అభివృద్ధికి కృషి చేస్తా :నోబుల్

విశాలాంధ్ర – కైకలూరు : కైకలూరు మండలం లోని వదర్లపాడు గ్రామంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కైకలూరు కూటమి కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గ్రామస్థులు, మహిళలు,నాయకులు, యువకులు భారీ సంఖ్యలో తిరుగుబాటు చేసి ఈ వైసీపీ ప్రభుత్వంలో వంట గ్యాస్ భారాన్ని మోయలేక పోతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే గ్యాస్ బండ ఇస్తామనడం చాలా సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తది తరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికలకు మరో 72 గంటలు సమయం ఉన్నందున ఎన్నిక ప్రవర్తనా నియమావళి విరుద్ధంగా ఏటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ జిల్లాలో రిటర్నింగు అధికార్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని అందరూ రిటర్నింగు అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, యంపిడివోలకు గుగూల్ మీట్ ద్వారా పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, బృందాలు 24 గంటలు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. గ్రామాలలో నగదు, మద్యం, విలువైన బహుమతులు పంపిణీలు జరిగే అవకాశాలు ఉన్నందున తహసీల్దార్లు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీలను అప్రమత్తం చేసి పంపిణీ జరగకుండా పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అత్యంత బాధ్యతగా పనిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచార లోపం లేకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లాలోని నియోజకవర్గ ఆర్వో లు, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఆదేశించారు.

# ఇండియా కూటమిని గెలిపించాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-తణుకు: రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. గురువారం స్థానిక అక్కమాంబ టెక్స్ టైల్స్ లిమిటెడ్ యూనియన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి కె. బి.ఆర్ నాయుడు, తణుకు నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి కడలి రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ బలహీన వర్గాల పీడిత తాడిత ప్రజల కోసం,దళిత వర్గాల ఉన్నతి కోసం ఎంత కృషి చేస్తుందని అన్నారు. 1925లో మొట్టమొదటిసారిగా భారతదేశంలో ప్రారంభమైన పార్టీ నేటికీ శాఖలుగా విస్తరించి ప్రజలు, కార్మిక, కర్షక వర్గాల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి రాకముందు ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని, సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని, ధరలు తగ్గిస్తామని, ఇతర దేశాలలో ఉన్న నల్ల ధనం తీసుకొచ్చి మన దేశంలో పేదలకు బ్యాంకుల్లో జమ చేస్తామని హామీ ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చకోలేక పోయారని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను ఒక కలంపోటుతో రద్దుచేసి నాలుగు లేబర్ కోట్ల పేరుతో కార్మిక హక్కులను హరించిన బిజెపి ను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బలరామ్, అక్కమాంబ టెక్స్ టైల్స్ లిమిటెడ్ యూనియన్ నాయకులు అనంత త్రివిక్రమ్, పుచ్చకాయల బాస్కరరావు, ఐశెట్టి కిషోర్, ఆకుల సాయి, కాశీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపుతోనే రాజ్యాంగ పరిరక్షణ

విశాలాంధ్ర – కామవరపుకోట : లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఇండియా కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని సీపీఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పిలుపునిచ్చారు. గురువారం కామవరపుకోటలో ఎన్నికల కరపత్రాలను ఆవిష్కరించి అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో భారత రాజ్యాంగానికి విఘాతం ఏర్పడుతున్న పరిస్థితులలో కాంగ్రెస్ వామపక్షాలు ఇతర లౌకిక పార్టీలతో కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయని తెలిపారు. నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి గాంధీని హతమార్చిన గాడ్సే సిద్ధాంతాలతో కూడిన ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేస్తారని, అందులో లౌకిక పదానికి స్థానం ఇవ్వమని నిస్సిగ్గుగా చెబుతున్నారని విమర్శిం చారు. తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు 10 ఏళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన హామీలను అమలు చేస్తా మని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. హిందూ మతోన్మా దాన్ని రెచ్చగొట్టి దేశంలో ప్రజల మధ్య అనైక్యత సృష్టించి వర్గ విభేదాలు కల్పించి ప్రశాంత భారతదేశాన్ని అశాంతి దేశంగా మార్చబోతున్న నరేంద్ర మోడీని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చలమల శ్రీనివాసరావు, బి కేయంయు నాయకులు గదుల సత్యనారాయణ, హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ నాయకులు శెట్టి నాగ బాలాజీ, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు పరసా శ్రీను, సోమయ్య, నల్లమోతుల అప్పన్న, తదితర రైస్ మిల్, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ, వైసీపీలను ఇంటికి పంపాలి

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు అమలు చేయలేని పాలకులు మనకొద్దని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మోడీని, రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన చేస్తున్న వైసిపిని ఇంటికి పంపాలని సిపిఐ భీమవరం రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారాం విజయాన్ని కోరుతూ గురువారం చినఅమిరం, రాయలం, గ్రామాల్లో సిపిఐ , సిపిఎం, కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక భారాలు వేసి ప్రజలను ఆర్థికంగా కృంగదీసిన ఘనత బిజెపిదన్నారు. కార్పొరేట్ శక్తులకు తలొగ్గిన మోడీ సర్కారు దేశ సంపదను దోచిపెట్టిందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్, నర్సాపురం పార్లమెంటు అభ్యర్థి కె.బి.ఆర్.నాయుడులను గెలిపించాలని ఆయన కోరారు. భీమవరం అసెంబ్లీ అభ్యర్థి అంకెం సీతారామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే భీమవరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, టిడిపి, వైసిపి చేసింది శూన్యమని గుర్తు చేశారు. గ్రామ స్వరాజ్యం కోసం కాంగ్రెస్ ఎంతో చేసిందని, ఉపాధి హామీ పథకం తో పేదలకు పని కల్పించిన ఘనత తమదేనన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, విద్యా వైద్యం ఆరోగ్యం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బ్రహ్మం, సిపిఎం నాయకులు ఎం.వైకుంఠరావు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, సర్దరీ, , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు, జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్, రాష్ట్ర కార్యదర్శి దుండి రవివర్మ, భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోసం రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు మణికంఠ ముత్యం విజయకుమార్, పొకెర్ల బాబ్జి, కురెళ్ళ సాయి వెంకటరామరాజు, నల్లి రాజేష్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీకి కౌంట్ డౌన్

### మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందని, వైసీపీకి కౌంట్‌డౌన్ మొదలైందని భీమవరం అసెంబ్లీ జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. భీమవరంలోని 23,24,25 వార్డుల్లో జనసేన, టీడీపీ, బిజెపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ భీమవరం ప్రజలు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని, ప్రజలు ప్రశాంతంగా జీవించేలా చేస్తానని, ప్రజలు స్వేచ్ఛగా బతకాలన్నా కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. డబుల్ ఇంజిన ప్రభుత్వంతోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని, కేంద్రంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని, ఏపి సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించడం తథ్యమని ఆయన ధీమావ్యక్తం చేశారు. జగన్‌ను నమ్మితే అన్నింటా మునిగిపోవడమేనని, ఈ ఐదేళ్లలో ప్రజలంతా ఎంతో నష్ట పోయారని అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్ కుమార్, జనసేన మండల అధ్యక్ష, కార్యదర్శులు మోకా శ్రీను, కత్తుల నిలేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు, మద్దుల రాము, గంటా త్రిమూర్తులు, మాజీ కౌన్సిలర్లు యాళ్ల వెంకటేశ్వరరావు, కొండ్రు శ్రీనివాస్, మైలబత్తుల ఐజాక్ బాబు, చెల్లబోయిన గోవింద్, ఉప్పులూరి చంద్రశేఖర్, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## మొగల్తూరులో వైసీపీ రోడ్ షో

విశాలాంధ్ర- మొగల్తూరు: మండలంలోని పాతపాడు గ్రామం నుండి గురువారం నరసాపురం పార్ల మెంటు వైఎస్ఆర్సిపి అభ్యర్థిని గూడూరి ఉమా బాల, నర్సాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజులు భారీ బైక్ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో కాళీపట్నం వెస్ట్, కాళీపట్నం ఈస్ట్, కొత్తట, ముత్యాలపల్లి, మొగల్తూరు సీతారాంపురం, గ్రామాల మీద నరసాపురం మండలంలోని ఆయా గ్రామాలు నుండి నరసాపురం పట్టణం చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసాదరాజు ఎంపీ అభ్యర్థి ఉమా బాల లు మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి మరో మారు జగనన్న ప్రభుత్వాన్ని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## టీడీపీలోకి సూరంపాలెం వైసీపీ కుటుంబాలు

విశాలాంధ్ర - గండేపల్లి : కిర్లంపూడి మండలం ముక్కోల్లు గ్రామం లో టీడీపీ సీనియర్ నాయకులు బస్వా వీరబాబు స్వగృహంలో టీడీపీ నాయకులు పోసిన బాబురావు ఆధ్వర్యంలో గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన 40 కుటుంబాల వారు వైసీపీకి రాజీనామా చేసి జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో దళితుల ఓట్లతో గద్దె నెక్కి ఈ వైసీపీ ప్రభుత్వం దళితుల పట్ల వివక్ష చూపించిందని దళితుల 27 పథకాలు రద్దుచేసిన ఘనత ఈ ముఖ్యమంత్రి చెందుతుందని దళిత ద్రోహి జగన్ రెడ్డిని ఓడించి చంద్రబాబు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఉమ్మడి ప్రభుత్వం రావడానికి జ్యోతుల నెహ్రూకి సైకిల్ గుర్తుపైన, ఎంపీ అభ్యర్థి టీ టైం ఉదయ్‌కి గాజు గ్లాస్ గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కృష్ణ మాధవ్, మేడిశెట్టి నారాయణరావు, తాతపూడి బాబురావు పాల్గొన్నారు.

## జనసేనలోకి కన్నబాబు అనుచరుడు కొండపల్లి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ తిమ్మాపురం సీనియర్ వైసీపీ నాయకులు ఎమ్మెల్యే కన్నబాబు అనుచరుడు కొండపల్లి పుత్రరావు గురువారం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ కార్యాలయంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన జనసేన గౌరవ అధ్యక్షులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పంతం నానాజీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి కూటమి గెలుపు తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సీతయ్య దొర, జనసైనికులు సోమేశ్వరరావు, పోల్నాటి చంటిబాబు, జనసైనికులు పాల్గొన్నారు.

## పొన్నాడ వ్యాఖ్యలు దిగజారుడుతనానికి నిదర్శనం

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ తన సామాజిక వర్గం తప్ప మిగతా కులాలన్నీ జాతి నీతి లేని కులాలంటూ వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని డాక్టర్ బిఆర్ కోనసీమ జిల్లా కార్యదర్శి రేవు రమేష్ దుయ్యబట్టారు. గురువారం పల్లం గ్రామంలో జరిగిన మత్స్యకారులు సమావేశంలో ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ జాతి నీతి ఉన్న ఏకైక కులం మత్స్యకారులేనని పరోక్షంగా మిగతా కులాలుజాతి నీతిలేని వాటిగా పరుష పదజాలంతో మాట్లాడడం సిగ్గు చేటన్నారు. తన జాతి గొప్పదే అని చెప్పుకోవడంలో తప్పులేదని, తన జాతే గొప్పదనుకోవడం అవివేకం అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయిన పొన్నాడ తన నిజ స్వరూపం బయటపెట్టారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆక్షేపించారు. ఇప్పటికైనా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్తాలప్రసాద్ డిమాండ్ చేశారు.

## తనయుడి కోసం వృద్ధ తల్లి ప్రచారం

విశాలాంధ్ర - అనపర్తి : నువ్వానేనా అనే రీతిలో అనపర్తి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, కూటమి ఉమ్మడి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మధ్య జరుగుతున్న పోటీ పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో మరింత ఆసక్తి కలిగిస్తుంది. ఇప్పటికే వైసిపి తరపున వైసిపి అభ్యర్థి సూర్యనారాయణ రెడ్డి, సతీమణి ఆదిలక్ష్మి, తనయుడు గౌతమ్ రెడ్డి ఓటర్లను ఆకట్టుకుంటూ ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, సతీమణి మహాలక్ష్మి, కుమారుడు మనోజ్ రెడ్డి, కుమార్తె డాక్టర్ సనాతని జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. ఇలా రెండు కుటుంబాల సభ్యులు హోరా హోరీగా తమ ప్రచారాలతో హోరెత్తిస్తుండగా గురువారం వృద్ధురాలైన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తల్లి సత్యవతి తమ స్వగ్రామం రామవరం లో వినూత్నంగా రిక్షాలో కూర్చుని కమలం గుర్తుకు ఓటేసి తనయుడు రామకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. స్వగ్రామంలో పట్టుకోల్పోయిన నల్లమిల్లి కుటుంబానికి ఈ సారైనా ఈ గ్రామంలో మెజారిటీ వస్తుందా అనే చర్చ కొనసాగడం విశేషం.

# సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

- ఓపీవోల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ నివాస్

విశాలాంధ్ర - కాకినాడ : సాధారణ ఎన్నికలు -2024 నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది పోలింగ్ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి నివాస్ పేర్కొన్నారు. గురువారం కాకినాడ రూరల్ నియోజకవర్గం రాయుడు పాలెం ఏపీఎస్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఓపీవోల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె నివాస్, ఎన్నిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఓపీవో ఇతర పోలింగ్ సిబ్బంది పోలింగ్ ప్రక్రియను ఎంత వరకు అవగాహన చేసు కున్నారో అడిగి తెలుసుకు న్నారు. 13న జరిగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలింగ్ విధులపై ఓపీవో ప్రత్యేకంగా అవగాహన పెంపొందించుకో వాలన్నారు, కాకినాడ రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాలగుమ్మిలో ఆనందరావు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - అమలాపురం : మండలంలోని పాలగుమ్మి, జనుపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయిత బత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు, పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్సీ సెల్ నాయకులు నగేష్, సర్పంచ్ భానాల భారతి, జనసేన పార్టీ నాయకులు శ్రీను, ఈశ్వర రావు, వేగిరాజు వెంకటరాజు, ముత్తా బత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి 60 కుటుంబాలు

విశాలాంధ్ర - అన్నవరం : అన్నవరం గ్రామం శివారు కొత్తపేటకు చెందిన 20 యాదవ కుటుంబాలు, 40 నాయి బ్రాహ్మణ కుటుంబాలు వరుపుల సుబ్బారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. శంఖవరం మండల ఎంపీపీ పర్వత రాజబాబు, పత్తిపాడు వైసీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే గ్రామ వీధులలో రోడ్డు షో నిర్వహించారు.

## వైసీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - కాకినాడ : ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు విజయలక్ష్మి నగర్‌లోని పార్టీ ఆఫీస్ వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా రాజరత్న సెంటర్, 7, 8 వార్డుల మీదుగా అంబేద్కర్ విగ్ర హం. అనంతరం 9, 10, 11వ వార్డులు, కొండ పల్లి వారి వీధి, న్యూ కాలనీ నుండి కాలువ మీదుగా, మారేడుబాక వంతెన, ఎమ్మార్వో ఆఫీస్ పక్క సందు నుండి ,చెరువుగట్టు తిరిగి, రావి చెట్టు మీదుగా అక్షర స్కూలు, గొల్లపుంత, టిట్కో ఇల్లులు, గొల్ల పుంత కాలనీ తరువాత కృష్ణ కళ్యాణి నగర్, ఆదిత్య కాలేజ్ పక్క నుండి 21వ వార్డు, అనంతరం మెయిన్ రోడ్డు నుండి ఏడిద రోడ్డు మీదుగా సైదులు పేట ,రైతు బజార్ 26, 27 వార్డులు చిన్న మసీదు వద్ద నుండి కరాచీ సెంటర్‌కు చేరుతుంది. అనంతరం బస్టాండ్ మీదుగా రాజరత్న సెంటర్, సత్యశ్రీ రోడ్డు మీదుగా సంఘం పుంత చేరుకుంటుంది. బైపాస్ రోడ్డు మీద గా పెద్ద కాలువ వంతెన, వీరభద్రపురం వద్ద మన ర్యాలీ ముగుస్తుంది. కాపున నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు అందరూ ఈ బైక్ ర్యాలీ కార్యక్ర మంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## ఆఖరి అవకాశం ... ఆశీర్వదించండి : వరుపుల

విశాలాంధ్ర - రౌతులపూడి : ఎన్నికల ప్రచారంలో భాగంగా రౌతులపూడి మండలం ఎన్ఎన్ పట్నం పంచాయతీ పరిధిలో ఉన్న వెంకటనగరం, ఈనం గ్రామాల్లో పర్యటించిన ప్రత్తిపాడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు పర్యటించారు. ప్రతి ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రతి ఒక్కరికి వివరంగా వివరించారు. ప్రతి ఒక్కరూ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## పవన్ రోడ్‌షోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : నేడు నియోజకవర్గంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రోడ్ షో కార్యక్రమం విజయవంతం చేయాలని సురక్ష హస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాసరావు గురువారం సురక్ష ప్యాలస్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో తెలిపారు. శుక్రవారం (నేడు). పవన్ కళ్యాణ్ నియోజవర్గం పర్యటన ఉన్నదని ఈ కార్యక్రమానికి జనసేన, టిడిపి, బిజెపి సంబంధించి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం యు కొత్తపల్లి మండలంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. చేబ్రోలు పవన్ నివాసం నుంచి ప్రారంభమై మల్లవరం మీదగా వచ్చి కొత్తపల్లి మండలం కొనపాపేట చేరుకుంటారని తెలిపారు. అక్కడ నుండి మూలపేట,అమీనాబాద్ జంక్షన్, ఉప్పాడ రింగ్ రోడ్డు, కొత్తపల్లి, వాకతిప్ప, ఎండపల్లి జంక్షన్, కొండెవరం మీదగా పిఠాపురం చేరుకుంటారని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పవన్ అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ని ప్రజలంతా గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజవర్గ కోఆర్డినేటర్లు మారిశెట్టి సత్తిబాబు(బుజ్జి), మురాల శెట్టి సునీల్, సానా నాగు, తెలగం శెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## సినీనటుడు శివాజీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - తాళ్లపూడి : గజ్జరం గ్రామంలో జరిగిన ఎన్డీయే కూటమి ఎన్నికల ప్రచారం లో సినీయాక్టర్ శివాజీ అదనపు ఆకర్షణగా నిలిచారు. గజ్జరం గ్రామంలో కూటమి అభ్యర్థి చేపట్టిన ప్రచారంలో బిజెపి నాయకులు శివాజీ పాల్గొని ఎన్డీయేకి ఓటేయాల్సిన అవసరాన్ని వివరించారు. ముందుగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రామానికి వచ్చిన శివాజీకి టీడీపీ నాయకులు పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు.ఈ ప్రచారంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బూర్జువా పార్టీలను ఇంటికి పంపాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : బూర్జువా, మతోన్మాద పార్టీలను ఇంటికి పంపవలసిన సమయం ఆసన్నమైందని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి పిలుపునిచ్చారు. ఈ గురువారం సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కాకినాడ ఎంపీ అభ్యర్థి బుగతా బంగార్రావు, ప్రత్తిపాడు అసెంబ్లీ అభ్యర్థి ఏగుపాటి అర్జు నరావులను గెలిపించాలని ఏలేశ్వరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్జువా మతోన్మాద పార్టీలతో భారత ప్రజా స్వామ్య వ్యవస్థకు పెనుముప్పు పొంచి ఉందన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలి అధికార, ధన దాహంతో కొనసాగుతున్న పార్టీలను సాధనంప కపోతే బడుగు బలహీన వర్గ మైనార్టీ ప్రజలు భవిష్యత్తులో మరింత ఇబ్బం దులు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మూడు నక్షత్రాల గుర్తుకు ఓటువేసి తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

## ఓటమి భయంతో దేశం విడిచి వెళ్లేందుకు జగన్ ప్రయత్నాలు : టీడీపీ మీడియా కోఆర్డినేటర్

విశాలాంధ్ర - అమలాపురం, రాజోలు : ఎన్నికలలో ఓటమి భయంతో సీఎం జగన్మోహన రెడ్డి దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు ఆరోపించారు. జగన్ దేశం విడిచిపోకుండా సిబిఐ, ఇడి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి దేవ వర ప్రసాద్‌తో కలిసి టిడిపి-జనసేన కూటమి అభ్యర్థుల విజయం కోసం గురువారం రాజోలు, శివకోటి గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోలో సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకోటిలో సతీష్ బాబు మీడియాతో మాట్లాడుతూ టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఏపీ రాజకీయాలలో సరికొత్త ప్రభంజనం సృష్టిస్తోందని ఆయన చెప్పారు. ప్రతీ ఎన్నికలలో సానుభూతి రాజకీయాలతో లబ్ది పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శిం చారు. ఈ ఎన్నికలలో కూడా సానుభూతి డ్రామా కోసం జగన్ ప్రణాళికలు రచించారని, అది గమనించే ఆయన తల్లి విజయమ్మ ప్రాణభయంతో విదే శాలకు వెళ్లిపోయారని చెప్పారు. చివరికి సానుభూతి కోసం గులకరాయి డ్రామా ఆడి జగన్ అభాసుపాలయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ ఎన్నిక లలో సానుభూతి కోసం జగన్ రెడ్డి చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయని అన్నారు. వచ్చిన జగన్మోహన రెడ్డికి ఇదే ఆఖరి ఛాన్స్ అని, ఏపీ ప్రజలు మరో ఛాన్స్ ఇవ్వరని చెప్పారు.

## తీర గ్రామాల్లో సుబ్బరాజు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - కాట్రేనికోన : నియోజక వర్గంలోని పల్లం, చిర్ర యానాం, నీలరేవు, గచ్చ కాయల పొర, రాజా నగరం, నాగపట్నం, మర్రి చెట్టు కాలిని, కాపుల పాలెం, రేవు వారి పేట, పిల్లి వారి గరువు తదితర తీర గ్రామ లలో ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ పిలిస్తే పలికే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని, ఎవ్వరు ఏ ఆపదలో ఉన్నా ముందుకు వచ్చానని గుర్తుచేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే మళ్లీ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి శాసన సభకు పంపాలన్నారు. తెలుగుదేశం ఎప్పుడు బీసీలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీ కార్పోరేషన్‌ను ఉత్సవ విగ్రహంగా చేశారని మండిపడ్డారు. కేవలం ఓటమి భయంతోనే ముమ్మిడివరం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ విచక్షణ మరచి నోటికి వచ్చినట్లు ప్రేలాపనకు పాల్పడుతున్నాడని సుబ్బరాజు మండిపడ్డారు. అన్నదమ్ముల్లా ఉండే కులాల మధ్య వర్గ చిచ్చు రేపి తద్వారా ఓట్ల లబ్ధి ఆశిస్తున్నారని, అయితే ఈ కుట్రలన్నీ గమనిస్తున్న ప్రజలు మాత్రం తమ నిర్ణయాన్ని ఎప్పుడో తీసేసుకున్నారని అన్నారు. కులం పేరుతో అగ్నికుల క్షత్రియుల్లో భావోద్వేగాన్ని రెచ్చగొట్టి ఇతరులపై విద్వేషాన్ని రెచ్చగొడుతున్నాడని, అగ్నికుల క్షత్రియులు ఇవన్నీ గమనిస్తున్నారన్నారు. ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో ముమ్మిడివరం నియోజకవర్గం నుంచినీ ఓటమి ఖాయమేనని, కూటమి పార్టీ కార్యకర్తలు, అభి మానులు నిన్ను చిత్తుచిత్తుగా ఓడించెందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మత్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి తమ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు. ప్రచారంలో నాయకులు నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, గుత్తుల సాయి, విత్తనాల వెంకటరమణ, దండుప్రోలు సత్యం, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, ఆకాశం శ్రీను, వెంట్రు సుధీర్, బొమ్మిడి లింగేశ్వర రావు, వాసంశెట్టి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న బండారు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రం ఆత్రేయపురం మండలం అంకం పాలెం గ్రామంలో ప్రారంభమైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తానని. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా గ్రామాన్ని అభివృద్ధి చేశామని వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధిని తుంగలో తొక్కారని అన్నారు. గ్రామంలో అర్హులకు ఇళ్ల స్థలాలు కేటా యించ లేదని అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంటి. హరీష్‌ను, తనను గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ శ్రేణులంతా కృషి చేసి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), యం రాజు, మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి, మల్లేపల్లి గ్రామాల్లో టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలో గండేపల్లి గ్రామంలో వైసీపీకి చెందిన యాదవ కులస్తులు గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామ వైసీపీకి చెందిన పలు కుటుంబాలు పరిమిబాబు ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరికీ నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. నెహ్రూ మాట్లాడుతూ ఎన్నికలు నాలుగు రోజుల్లో వస్తున్న నేపథ్యంలో కూడా ఈరోజుకి టిడిపిలోకి చేరికలు జరుగుతున్నాయంటే జగన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలు ఆ పార్టీపై ఇంత వ్యతిరేకత వ్యర్ధమవుతుందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి అభివృద్ధి సంక్షేమాన్ని సమాన స్థాయిలో అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు, పరిమి బాబు, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, వెంపాటి రాజు, దొమ్మ శ్రీను, తెలగ రెడ్డి వీరభద్రరావు, త్రిమూర్తులు, శ్రీను (పండు), రామకృష్ణ పాల్గొన్నారు.

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidate and up to two days before the date of pole.

**Format C-1**

(For Candidate to publish in news papers, TV)

**Declaration about criminal cases:**

( As per the judgment Dt.25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others Vs Union of India and other)

Name and Address of Candidate: **VANAMADI VENKATESWARA RAO @ KONDABABU**
D.No.46-13-4, Church Square, Jagannaickpur,
Kakinada-533 002, Kakinada District, Andhra Pradesh

Name of the Political Party: **TELUGU DESAM PARTY**
(Independent candidate should write "Independent" here)
Name of the Election: **Legislative Assembly, Andhra Pradesh**
Name of the Constituency: **41- KAKINADA CITY**

I, **VANAMADI VENKATESWARA RAO @ KONDABABU** (name of Candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents;

(A) Pending criminal cases.

| Sl. No | Name of the Court | Case No. and Date | Status Case (s) | Section (s) of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | FIR No.41/2023 of Biccavolu P.S. | Under investigation | U/Sec. 143, 353 IPC |
| 2 | 2nd Addl. JFCM Kakinada | C.C.No.1609/2023 (FIR No.73/2023) Dt. 24-04-2024 | For appearance | U/Sec.188, 143, 341 R/w 149 IPC |
| 3 | 2nd Addl. JFCM Kakinada | C.C.No.46/2023 (FIR No.96/2023) Dt. 20-11-2023 | For appearance | U/Sec.341, 186, R/w 149 IPC |
| 4 | Not Applicable | FIR No.228/2023 of I Town (L&O) P.S. Kakinada | Under investigation | U/Sec. 151 Cr.P.C. |
| 5 | Not Applicable | FIR No.129/2022 of I Port P.S. Kakinada | Under investigation | U/Sec. 143, 447, 427 188, 506 R/W 149 IPC |
| 6 | Not Applicable | FIR No.100/2022 of I Town (L&O) P.S. Kakinada | Under investigation | U/Sec. 143, 290, 353 R/w 149 IPC, Sec. 155 (3) of Cr.P.C. |
| 7 | Not Applicable | FIR No.111/2022 Pithapuram Rural PS | Under investigation | U/Sec. 151 Cr.PC |
| 8 | 4th Addl. JFCM | C.C.No.1608/2023 (FIR No. 225/2022) | For appearance | U/Sec.188, 143, 341 R/W 149 IPC |
| 9 | Not Applicable | FIR No.215/2021 of Port PS Kakinada Dt.06-10-2021 | Under investigation | U/Sec. 447 R/w 149 IPC, Sec. |
| 10 | Not Applicable | FIR No.234/2021 of I Town (L&O) PS Kakinada Dt.20-10-2021 | Under investigation | U/Sec. 151 Cr.P.C. |
| 11 | Not Applicable | FIR No17/2020 of I Town (L&O) PS Kakinada Dt.20-01-2020 | Under investigation | U/Sec. 151 Cr.P.C. |
| 12 | 2nd Addl. JFCM Rajamahendravaram | C.C. No.447/2022 (FIR No. 350/2020) Dt.15-07-2024 | For appearance of the accused | U/Sec. 188, 270 IPC R/W 34 IPC |
| 13 | Not Applicable | FIR No.69/2014 of I Town (L&O) PS Kakinada | Under investigation | U/Sec. 188, 126 of R.P. Act |

(B) Details about cases of conviction for criminal offences

| SI | Name of Court & Date (s) of order (s) | Description of Offcnce (s) punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | Nil | Nil | Nil |
| 2 | Nil | Nil | Nil |
| 3 | Nil | Nil | Nil |

In the case of election to council of States or election to Legislative Council by MLA, mention the election concerned in place of name of Constituency.

Kakinada
Dt :10-05-2024

**VANAMADI VENKATESWARA RAO @ KONDABABU**
**41- KAKINADA CITY ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH**

## బీసీల ఆత్మీయ సమావేశం

**విశాలాంధ్ర-దేవరపల్లి:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించారని రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. గురువారం గోపాలపురం నియోజక వర్గం పరిధిలోని దేవరపల్లి మండలం , ఎర్న గూడెం గ్రామంలో బీసీల ఆత్మీయ సమావేశం జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు సూర్యచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనితతో కలిసి పాల్గొన్నారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. 2024 మే 13 జరిగే ఎన్నికల్లో 11 పార్లమెంట్ సీట్లు, 48 ఎమ్మెల్యే స్థానాల్లో బీసీలు పోటీ చేస్తున్నారన్నారు. రెండు ఎమ్మెల్సీలు కూడా గీత కులాలకు ఇచ్చారని, ఫూలే, అంబేద్కర్ భావజాలంతో జగన్ బీసీలకు రాజ్యాధికారం దక్కే దిశంగా పాలన సాగిస్తున్నారన్నారు. జగన్ పాలనలో బీసీలకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అనునిత్యం కృషిచేసిన జ్యోతిభా ఫూలే అడుగు జాడల్లో నడుస్తున్న జగన్‌కు బీసీలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలలో రెండు ఓట్లు ఉంటాయని, ఒకటి గోపాలపురం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తానేటి వనితకు మరో ఓటు రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు , ఏఎంసీ మాజీ చైర్మన నరహర శెట్టి రాజేంద్ర, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల మద్దతు కోరిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - అన పర్తి :** మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి మండలంలోని బిక్కవోలు, ఇల్లపల్లి, రంగాపురం,కాపవరం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీలను కలిసి వైసీపీకి మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

## వ్యాపార, వాణిజ్య సంస్థలకు సెలవు

- కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీ
- జిల్లా కార్మిక శాఖ సహాయ సంచాలకులు నాగలక్ష్మి

**విశాలాంధ్ర - అమలాపురం :** లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13న జరగనున్న పోలింగ్ దృష్ట్యా వ్యాపార, వాణిజ్య సంస్థలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కార్మికశాఖ సహాయ సంచాలకులు నాగలక్ష్మి గురువారం తెలిపారు. కార్మికశాఖ కమిషనర్ నుంచి అందిన ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సెలవు దినం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. దుకాణాలు, వ్యాపార సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులకు తమ ఓటుహక్కును విని యోగించు కోవడానికి సెలవు దినంగా ప్రకటించారన్నారు. ఏదైనా వ్యాపారం, వాణిజ్యం పారిశ్రామిక సంస్థ, ఏదైనా ఇతర సంస్థలలో ఉద్యోగం చేస్తున్న ప్రతి వ్యక్తి, శాసన సభ, లోక్ సభ ఎన్నికలలో ఓటు వేయడానికి అర్హులైన ప్రతి వ్యక్తికి పోలింగ్ రోజున సెలవు మంజు చేయాలని తెలిపారు. ప్రజా ప్రాతి నిధ్య చట్టం ప్రకారం సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, అటువంటి వ్యక్తి వేతనాల్లో ఈ సెలవుకు సంబంధించి ఎటు వంటి తగ్గింపు చేయరాదన్నారు. యజమాని సబ్ సెక్షన్-1,2 నిబంధనలను ఉల్లంఘిస్తే యజమాని జరిమానాతో శిక్షార్హులని తెలిపారు. పోలింగ్ జరిగే నియోజక వర్గంలో పనిచేసే రోజు వారీ వేతనం, సాధారణ కార్మికులు ఓటు వినియో గించుకోవ డానికి అర్హులని తెలిపారు. పోలింగ్ రోజున కార్యా లయం మూసివేసినా కార్మికులు సెలవు వేతనాలకు అర్హులని తెలిపారు. కార్మికశాఖ ఆదేశాలను యజ మానులు అందరూ పాటించి కార్మికులకు ఎన్నికల రోజున సెలవు మంజురు చేయా లని తెలిపారు.

## రాబోయేది ఉమ్మడి ప్రభుత్వమే : బొమ్మిడి

**విశాలాంధ్ర - రాజోలు :** త్వరలో రాబోయేది తెదేపా, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వమేనని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జనసేన నాయకురాలు బొమ్మిడి దుర్గాభవాని మహేష్ అన్నారు. రాజోలు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి దేవ వరప్రసాద్, అమలాపురం పార్లమెంటరీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌కు మద్దత్తుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బొమ్మిడి దుర్గాభవాని మాట్లాడుతూ జగన్ నిరంకుశ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని అన్నారు. త్వరలో ఉమ్మడి కూటమి అధికారం చేపడుతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోకా పార్వతీ, చింతా ప్రసాద్, ఉలిశెట్టి అన్నపూర్ణ, చింతపల్లి నాగలక్ష్మి, చెల్లింగి జాంభవతి, పెసింగి ఏసు, అంబటి హైమావతి, పిన్నింటి ఆదినారాయణ, దార్ల జానకీ మీనా తదితరులు పాల్గొన్నారు.

### Format C-I

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate Union : **DONGA SATYA RAM**
S/o. CHANDRA RAO, D.NO. 3, PERURUVILLAGE, ALLAVRAM MANDAL. Dr. B.R Ambedkar Konaseema District

Name of political party: **INDEPENDENT**

Name of Election : **Legislative Assembly, Andhra Pradesh**

Name of Constituency: **No:43, MUMMIDIVARAM ASSEMBLY CONSTITUENCY.**

I **DONGA SATYA RAM** a candidate for the above mentioned election, Declare for Public information the following details about criminal antecedents.

**(A) Pending Criminal Cases**

| Sl. No | Name of Count | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of fence(s) |
|---|---|---|---|---|
| 1 | Judicial First Class Magistrate Court, Amalapuram | **Cr. No. 514/2023** | Pending | 304-11 IPC,180.181 MV ACT, I am Alleged as the owner of an accident vehicle. |
| 2 | Judicial First Class Magistrate Court, Razole | **Cr. No. 260/2022** | Pending | 8 (C) RAW 20 (b) (II) (C) of NDPS ACT. 1985, Allegation of custody of Ganja. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| Nil | Nil | Nil | Nil |
| Nil | Nil | Nil | Nil |
| Nil | Nil | Nil | Nil |

*This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll. In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.*

Sd/- **DONGA SATYA RAM**
Contesting Candidate of INDEPENDENT
for 43, MUMMIDIVARAM ASSEMBLY CONSTITUENCY



### Format C-1

**(for candidate to publish in Newspapers, TV)**

**Declaration about criminal cases**

**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate: **GOLLAPALLI SURYA RAO,** EX- M.L.A,
S/O (late) Appa Rao, Door No. 7-28/1, Ravulapalem (V) (M)
Dr. B.R.Ambedkar Konaseema District
[Erstwhile East Godavari District] 533238, E.G.DT

Name of political party: **Yuvajana Sramika Rythu Congress Party [YSRCP]**
*(Independent candidates should write "Independent" here)*

Name of Election : **GENERAL ELECTION 2024 [APLA]**

*Name of Constituency: **45-RAZOLE (SC) Andhra Pradesh**

I, **GOLLAPALLI SURYA RAO,** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal Cases**

| S.No | Name of Court | Case No and dated | Status of case(s) | Section of the Acts Concerned & brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | JFCM Razole | Crime No 251/2020 PS Razole | Case is under Investigation | Sec 188, 269, 270, 271 r/w 34 IPC Sec 2,3, 4 APEDCRA 2020 Disobedience to an order lawfully promulgated by a public servant, Negligent act likely to spread infection of disease dangerous to life. Malignant behavior which is likely to transmit life-threatening disease infection |
| 2. | JFCM Razole | Crime No 78/2022 PS Malikipuram | Case is under Investigation | Sec. 341, 143, 290 r/w 109 I.P.C Unlawful assembly. wrongful restraint and public nuisance |

**(B) Details about cases of conviction for criminal offences**

| S.No. | Name of court & date(s) of Order(s) | Description of offence (s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nil | Nil | Nil | Nil |

SD/-**GOLLAPALLI SURYA RAO**
45-RAZOLE (SC) Andhra Pradesh

## కూటమి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు నియోజవర్గం తోగమ్మి గ్రామంలో టిడిపి కూటమి గురువారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంక టేశ్వరరావు ప్రచార కార్యక్రమం పాల్గొని ఎన్డీఏ కూటమికి ఓటు వేసి ఎన్డీఏ కూటమి నీ గెలిపించాలని కోరారు రాష్ట్రం లో అరాచక పాలన పోవాలంటే సైకో జగన్ పోవాలని ప్రతి ఒక్కరు ఓటు సైకిల్ గుర్తు వేసి నన్ను గెలిపించాలని కొవ్వూరు నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్న సమస్యలపై గలమెత్తి అసెంబ్లీలో పోరాడతానని గత ఐదు సంవత్సరాలు సైకో పాలనలో కొవ్వూరు నియోజవర్గంలో కనీసం రోడ్లు మంచినీటి డంపింగ్ సమస్యపై దృష్టి చారించలేకపోయారని రైల్వే స్టేషన్లో రైళ్లు నిలుపుదల విషయంలో కూడా కనీసం ప్రజలకి న్యాయం చేయలేకపోయారని టీడీపీ ప్రభుత్వం అధికారం రాగానే నియోజకవర్గంలో ప్రతి సమస్యపై పోరాడి ప్రతీది చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ, బీజేపీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

**యాదవులు, విశ్వ బ్రాహ్మణుల సమావేశంలో వైసీపీ నేత ముద్రగడ**

విశాలాంధ్ర - కాకినాడ, కిర్లంపూడి : రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం కోరారు. కిర్లంపూడిలో ముద్రగడ నివాసంలో పిఠాపురం నియోజకవర్గం, యాదవులు విశ్వబ్రాహ్మణులు ముద్రగడ పద్మనాభంను మర్యాదపూర్వకంగా కలిసి వైసీపీ విజయానికి కృషి చేస్తామని ముద్రగడకు హామీ ఇచ్చారు. యాదవుల, విశ్వబ్రాహ్మణుల సమావేశంలో ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ పేదలకు పెత్తందారుల మధ్య ఎన్నికల్లో సంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగన్ పక్షాన నిలబడాలని కోరారు. మంచి జరిగితే ఓటు వేయండి అని ప్రజలను నేరుగా అడుగుతున్న ముఖ్యమంత్రిని రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు చూడలేదన్నారు. పేదల ఇంటి ముందుకే పరిపాలనను పంపిన ఘన చరిత్ర ముఖ్యమంత్రి జగన్‌దని చెప్పారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్‌ను, పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగా గీతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

## కూటమికి వెల్లువెత్తిన ప్రచార ప్రవాహం

**హోరెత్తించిన తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు, బీజేపీ నేతలు**

విశాలాంధ్ర - రాజా నగరం, సీతానగరం : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో ఎన్డీఏ కూటమి ప్రచారానికి అటు నాయకుల్లో, ఇటు ప్రజల్లో ప్రచార ప్రవాహమా అన్నట్లు దారి పొడవునా విశేష స్పందన లభించింది. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బొడ్డు వెంకట రమణ చౌదరి, బీజేపీ ఇంచార్జీ నిరుకొండా వీరన్న చౌదరి అధ్యక్షతన జనసేన అసెంబ్లీ అభ్యర్థి బత్తుల బలరామ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కూటమి ప్రచారంలో రాజమండ్రి పార్లమెంటు ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామ కృష్ణలు కలిసి మండలంలోని హౌసింగ్ బోర్డు,దివాన్ చెరువు, రాజానగరం,వల్లకడి యం క్లస్టర్ పరిధిలో గురువారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులు దగ్గుబాటి పురంధేశ్వరి, బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ కూటమి అధికారం లోకి రాగానే నిరో ద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా అడుగులు వేసేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సుధాకర్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటి బాబు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు,బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు వంక మల్లిఖార్జున స్వామి,రాజమండ్రి పార్లమెంట్ తెలుగు ప్రొఫె షనల్స్ వింగ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజేష్, కొల్లం రత్నం, అరవరాజు, చిట్టిప్రోళ్ళ పద్దరాజు, బ్రహ్మాజీ, సర్పంచ్ చావ ప్రసాద్, సురేష్, జనసేన నాయకులు కిమిడి శ్రీరాం, వేగిశెట్టి రాజు,నాయకులు పాల్గొన్నారు.

## పి మల్లవరంలో శివన్నారాయణ ప్రచారం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్ళరేవు మండలం పి మల్లవరం గ్రామంలో ముమ్మిడివరం ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక జనసేన, తెదేపా కార్యకర్తలతో కలిసి పి మల్లవరంలో మాజీ సర్పంచ్ కుడుపూడి శివన్నారాయణ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బాబూరావు, రాయుడు గంగాధర్, సూరిబాబు, ప్రసాద్, సత్యనారాయణ, వీర, పోసింశెట్టి సూర్య ప్రకాష్, కోడి కత్తి శ్రీను పాల్గొన్నారు.

# ఇండియా కూటమికి పట్టం కట్టండి

**సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు**

విశాలాంధ్ర -భీమవరం: ఇండియా కూటమిని గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. ఇండియా కూటమిని గెలిపించాలని భీమవరంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో కోనాల భీమారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్, నర్సాపురం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కె.బి.ఆర్.నాయుడు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ రాష్ట్రానికి పదేళ్లపాటు ప్రత్యేక హోదా, విభజన హామీలు, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వంటి వాటితోపాటు అనేక ప్రధాన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా గాలికొదిలేశాయని విమర్శించారు. దేశంలో నిశబ్ద విప్లవం రాబోతుందని ఉత్తర భారతంలో ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు ఖాయమని వార్తలు వస్తున్నాయని కోనాల గుర్తు చేశారు. రాజ్యాంగానికి సవాళ్లు ఏర్పడుతున్నాయని, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, లౌకికత్వం ప్రశ్నార్ధకం ఏర్పడి భిన్నత్వంలో ఏకత్వానికి తూట్లు పడ్డున్నాయని, జిల్లాలో పోటీలో ఉన్న కాంగ్రెస్ ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోనాల విజ్ఞప్తి చేశారు. నరసాపురం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కె.బి.ఆర్.నాయుడు మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దుతానని, కాంగ్రెస్ తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. నరసాపురం-కోటిపల్లి రైల్వేలైను, ఆక్వా, వరి సాగు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని, కోల్డ్ స్టోరేజీలు, ఐటి హబ్బు ఏర్పాటు చేస్తామని నాయుడు అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలన, ఐదేళ్ల వైసిపి పాలనలో అన్ని తరగతుల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని, దీంతో ప్రజలకు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ కన్పిస్తోందని, బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. విభజన హామీలను అమలు చేయడంలో బూర్జువా పార్టీలు వైఫల్యం చెందాయని వారికి తగిన శాస్తి చేయాలన్నారు. సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు మీన్ ఛంద్ మీనా, కాంగ్రెస్ పార్టీ భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థి సీతారాం పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే మోడీని ఓడించాలి : సీతారాం ఏచూరి

విశాలాంధ్ర - కూనవరం : దేశంలో ఇప్పుడు జరగబోతున్న ఎన్నికలు దేశ భవిష్యత్తు కి అత్యంత కీలకమైనవని, రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు ప్రజాస్వామ్యం లౌకిక సమైక్యతలను కాపాడుకోవాలంటే వాటి విధ్వంసానికి పూనుకున్న నరేంద్ర మోడీని ఓడించడం ఒక్కటే మార్గమని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. రంపచోడవరం అసెంబ్లీ, అరకు పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్న సీపీఐ ,కాంగ్రెస్ బలపరుస్తున్న సీపీఎం అభ్యర్థులు లోత రామారావు, అప్పలనర్సు విజయాన్ని కాంక్షిస్తూ కూనవరంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మోడీ ఆర్థిక మతతత్వ విధానాలను ప్రశ్నించే ఎంతోమంది ప్రతిపక్ష కార్యకర్తలను, జర్నలిస్టులను ఛార్జ్ షీట్ కూడా వేయకుండా ఐదు నుంచి ఆరు సంవత్సరాల పాటు జైలులో ఉంచారని, వారు ఏం నేరం చేశారో కూడా ఇప్పటివరకు సమాజానికి తెలియదని ఇంతటి నిరంకుశ పరిపాలన దేశంలో ఎన్నడు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి మోడీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యం లౌకికవాదం హరించి వేస్తారని మతతత్వ ధోరణితో హింస పెరిగిపోతుందని జోస్యం చెప్పారు. దేశంలో 70 శాతం మంది ప్రజల వద్ద అంటే సుమారు 100 కోట్ల మంది ప్రజల వద్ద ఉన్న సంపద ఎంతో కేవలం 22 మంది వ్యక్తుల వద్ద ఉన్న సంపద కు సమానమని అన్నారు. 16 లక్షల కోట్ల రూపాయల కార్పొరేట్ కంపెనీల మోడీ మిత్రుల బ్యాంకు రుణాలను మాఫీ చేయడం వలన ఇది జరిగిందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తే తప్ప రిజర్వేషన్ల రద్దు కుదరదని రాజ్యాంగం రద్దు చేయడానికి పెద్ద కుట్ర జరుగుతుందన్నారు.

అనంతరం సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తనకు అధికారం ఇస్తే ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుని మార్చేస్తానని గంభీరమైన హామీలు గుప్పించి తీరా అధికారం చేపట్టాక లక్షల ఎకరాల గిరిజనుల భూములను ముంపుకు గురి చేసి గిరిజనులకు తీరని అన్యాయం చేశారనివిమర్శించారు. పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడ నెరవేర్చకుండా మళ్లీ ఏ మొఖం పెట్టుకొని ఎన్నికలకు సిద్ధమయ్యావు జగన్ అని ప్రశ్నించారు కుటుంబాన్ని రోడ్డుపాలు చేసి ఐదేళ్లపాటు ప్రజలను గాలికి వదిలేసి ఇప్పుడు రోడ్డెక్కి మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యావని ప్రజలు తెలుసుకున్నారని ఎద్దేవా చేశారు తనది కడప పౌరుషమని ప్రగల్బాలు పలికే నువ్వు ఢిల్లీ పోయి మోడీ కాళ్లు ఒత్తడానికి వంగి వంగి నమస్కారాలు పెట్టడానికి సిగ్గు లేదా అన్నారు చంద్రబాబు పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి ఈ ముగ్గురిలో ఎవరికి ఓటేసిన నరేంద్ర మోడీ జేబులోకే పోతాయని అతనే ప్రధానమంత్రి అవ్వడానికి ముగ్గురు విడివిడిగా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ దళితులను దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసే వైసిపి గుండాలకు ఓట్లు వేస్తే మన బిడ్డల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని అన్నారు. ఈ బహిరంగ సభలో వై వి రావు కుంట కాంగ్రెస్ ఎమ్మెల్యే కొవ్వాసి లక్మా, బందారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## 30 మోడల్ పోలింగు కేంద్రాలు

**- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత**

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని 21 మండలాల్లో 30 మోడల్ పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ పోలింగు కేంద్రాలలో భాగంగా అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఉన్న ప్రతి మం డలం లో ఒక మోడల్ పోలింగు కేంద్రాన్ని ఏర్పా టు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున ప్రత్యేకంగా మహిళా కోసం జిల్లాలో ఏడు మహిళా పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్లమెంటు నియోజక వర్గ పరిధిలో ప్రత్యేకంగా రెండు యువజన ఓటరు పోలింగ్ కేంద్రాలను యువజన ఓటర్లు కోసం రాజమండ్రి సిటీ, కొవ్వూరు (ఎస్సి) నియోజక వర్గం లో ఏర్పాటు చేశా మని తెలిపారు. అదే విధంగా రాజానగరం, రాజమండ్రి రూరల్ అసెంబ్లి నియోజకవర్గ పరిధిలో రెండు దివ్యాంగుల ఓటర్ల కోసం కేటాయించడం పిడబ్ల్యుడి పోలింగు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# విస్తృతంగా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - జగ్గంపేట : నియోజకవర్గంలో ఫ్యాన్ జోరందుకుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో వారం రోజులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని విస్తృతం చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోట నరసింహం కుటుంబ సభ్యులు నియోజక వర్గంలో నెల రోజులుగా ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. నరసింహం భార్య వాణి, కుమారుడు రాంజీ, కోడలు శ్రీనిధి, కుమార్తె ప్రసూన గ్రామాల్లోని ఇళ్లకు వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరసింహంను, అలాగే ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరొకసారి జగన్‌ను సీఎం చేసుకోవాలని వారు ప్రజలను కోరుతున్నారు. దీనిలో భాగంగా గురువారం జగ్గంపేట మండలం బావవరం, సీతారామపురం గ్రామాల్లో కోడలు శ్రీనిధి, కుమార్తె కుమార్తె ప్రసూన ఇంటింటా ప్రచారం చేశారు. నరసింహంను, చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని ప్రతి ఇంటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచి లక్ష్మణదొర, కృష్ణార్జున తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలో చేరిన పలు కుటుంబాలు

**టి.నరసాపురం :** రాజుపోతేపల్లి గ్రామంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకట చలపతి రావు ఆధ్వర్యంలో నల్లూరి వెంకటేశ్వరరావుతో పాటు 50 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలో గురువారం చేరారు. టిడిపి పోలవరం నియోజకవర్గంఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు వారికి పార్టీ కండవ కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. పోలవరం ప్రాజెక్టు, చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి చిర్రి బాల రాజు ఎన్నికల గుర్తు గాజు గ్లాసు, టిడిపి ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల గుర్తు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడు రామకృష్ణారావు గౌడ్, బొంతు సత్యనారాయణ, వెలిది నాగబాబు, గుమ్మళ్ళ బాలరాజు, బివి శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, చిలకా బాలయ్య పాల్గొన్నారు.

## జగన్‌ను సాగనంపుదాం

**విశాలాంధ్ర - పెంటపాడు :** రాష్ట్రాన్ని పట్టిపీడించిన అవినీతి అనకొండ, తాడేపల్లిగూడెం తిమింగలం కొట్టు సత్యనారాయణను మన (బిడ్డల) యువత భవిష్యత్తును హరించిన మానవ వైరస్ జగన్‌ను సాగనంపేందుకు సమయం లేదు ప్రజలంతా సన్నద్ధం కావాలని, తాడేపల్లిగూడెం కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం రామచంద్రపురం, మీన వల్లూరు, బి కొండేపాడు, కోరుమిల్లి, రావిపాడు, చింతపల్లి, తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీలతో కలిసి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకోకుండా వారికి సేవ చేసే భాగ్యం మరిచి రాష్ట్రంలో జగన్, నియోజకవర్గంలో కొట్టు సత్యనారాయణ అవినీతి అనకొండలా తయారయ్యారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ సామాజిక వర్గానికి, బిసి సామాజికవర్గ కులవృత్తులకు అందించాల్సిన నిధులు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. గ్రామ గ్రామాన కూటమి అభ్యర్థులకు మోటార్ సైకిల్ ర్యాలీలతో, పూల వర్షంతో, హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## తాగునీటి చెరువులో పడి వ్యక్తి మృతి

**విశాలాంధ్ర - యు కొత్తపల్లి :** కాకినాడ రూరల్ పండు గ్రామంలో ఉన్న త్రాగునీటి చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు మృతి చెందాడు. స్థానికులు సమాచారం మేరకు కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామానికి చెందిన సిద్ధి దుర్గా ప్రసాద్ (38) కొన్ని సంవత్సరాలుగా పండురు త్రాగునీటి స్కీంలో పనిచేస్తున్నాడు. రోజు వెళ్లే విధంగా గురు వారం ఉదయం నాలుగు గంటలకు వాటర్ స్కీమ్ చేరుకొని విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారడంతో త్రాగునీటి చెరువులో పడి పోవడంతో మృతి చెందాడు. మృతదేహాన్ని తీసేందుకు నేమంకు చెందిన మత్స్యకారులు సంఘటన స్థలానికి చేరుకొని చెరువులో వలవేసి మృతదేహాన్ని వెలికి తీశారు. దీనిపై తిమ్మాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైసీపీకి ఓట్లు అడిగే అర్హత లేదు

**విశాలాంధ్ర - రాజమహేంద్రవరం :** ఒబిసి, మోర్చా జిల్లా అధ్యక్షులు కాలెపు సత్యసాయిరాం అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో టీడీపీ నుండి జిల్లా అధికార ప్రతినిధి సంసాని ప్రసాద్ జనసేన నుండి దాసరి గురునాధం ఎస్కే భాష లిమ్రా ఒబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కురగంటి సతీష్ బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపిశ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ బీసీలను మోసం చేస్తుంది అని అన్నారు. ఈ విషయం బిసి సమాజం గ్రహించింది అందుకే బిసి గోడపై నుండి ఓటమిని దాటాలని జగన్‌రెడ్డి ఆలోచిస్తున్నారు. ఒబిసి అభ్యున్నతికి పాటుపడిన నరేంద్రమోడీ ప్రభుత్వం కేంద్రంలో ఉంటే బీసీలను వంచన చేసే ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉంది. అన్నదమ్ముల్లా ఉన్న గీత కులాల మధ్య చిచ్చు పెట్టిన వైసిపికి వారిని ఓట్లు అడిగే అర్హత లేదు. నరేంద్రమోడీ ప్రభుత్వం ఒబిసి కమిషన్‌కి రాజ్యంగ హోదా, క్రిమిలేయర్ పెంపు, విశ్వకర్మ, ముద్ర, స్వనిధి, మత్స్య సంపద యోజన, వెయ్యి కోట్లతో స్కాలర్‌షిప్‌లు, లక్ష కోట్లతో స్టాండప్ ఇండియా, చేనేత వారోత్సవాలు, అందరికి ఇల్లు రేషన్ ఔషధాలు వైద్యం మరుగుదొడ్లు అందించారు. వృత్తి శిక్షణ కేంద్రాలు స్టడీ సర్కిల్స్ సంక్షేమ హాస్టల్స్ లను నిర్వీర్యం చేశారు. సాంస్కృతిక కళాకారులకు చేయూత లేదు. సంచార జాతుల అభివృద్ధి రక్షణ లేదు. రాష్ట్ర చరిత్రలో బీసీలకు ఒక రూపాయి నిధులివ్వకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం ముగిసింది. బిసి సమాజం ఏకమయ్యి ఈ దుర్మార్గం అవినీతి జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని ప్రజలకు బిసి సమాజానికి పిలుపునిచ్చారు.

## జై భారత్ నేషనల్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలి

**విశాలాంధ్ర - రాజమహేంద్రవరం:** ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే రూరల్ నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని జై భారత్ నేషనల్ పార్టీ తరుపున రాజమండ్రి రూరల్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన్నవ రఘురామ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. లీగల్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందేలా చూస్తామన్నారు. డ్రైనేజీ వ్యవస్థను సరిదిద్దుతామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రఘురామ్ చెప్పారు. భూహక్కు చట్టం వల్ల భూ యజమానులకు నష్టం జరుగుతుందని రఘురామ్ ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ చట్టం తెచ్చిందని తెలిపారు.అమరావతిలో ఆస్తులు కాపాడుకునేందుకు టీడీపీ జనసేన బీజేపీతో కూటమి కట్టిందని రఘురామ్ విమర్శించారు. తమ జై భారత్ నేషనల్ పార్టీకి ఒక అవకాశం కల్పించాలని కోరారు. విలేకరుల సమావేశంలో న్యాయ సలహాదారు ఎం.గోపి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కాబోయే సీఎం చంద్రబాబు

**విశాలాంధ్ర- కొవ్వూరు:** కొవ్వూరు పట్టణంలో రెండు మూడు నాలుగు వార్డులో ఇంటింట ప్రచారం ఎన్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీల అభ్యున్నతకు కృషి తప్పక ఫలిస్తుందని ఆంధ్రప్రదేశ్ కాబోయే సీఎం చంద్రబాబు అని బీజేపీ రాష్ట్ర నాయకులు గెల్లా కేశవ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ బిజెపి నాయకులు పసుపులేటి సునంద బొందాడ సత్యనారాయణ కటకం శెట్టి వెంకటేశ్వరావు యాదగిరి శ్రీను యాదగిరి దావీదు బోడపాటి వెంకటేశ్వర్లు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటమి భయంతో దేశం విడిచి వెళ్ళేందుకు జగన్ ప్రయత్నాలు



**విశాలాంధ్ర - రాజోలు :** ఎన్నికలలో ఓటమి భయంతో సిఎం జగన్మోహన రెడ్డి దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు ఆరోపించారు. జగన్ దేశం విడిచిపోకుండా సిబిఐ, ఇడి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి దేవ వర ప్రసాద్‌తో కలిసి టిడిపి-జనసేన కూటమి అభ్యర్థుల విజయం కోసం గురువారం రాజోలు, శివకోటి గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోలో సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకోటిలో సతీష్ బాబు మీడియాతో మాట్లాడారు. టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఏపీ రాజకీయాలలో సరికొత్త ప్రభంజనం సృష్టిస్తోందని ఆయన చెప్పారు. ప్రతీ ఎన్నికలలో సానుభూతి రాజకీయాలతో లబ్ది పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన రెడ్డికి ఇదే ఆఖరి ఛాన్స్ అని, ఏపీ ప్రజలు మరో ఛాన్స్ ఇవ్వబోరని చెప్పారు.

# విద్యతోనే అభివృద్ధి....

**భీమవరం రిజర్వ్డ్ సి.ఐ. కె.వెంకట్రావు**

**విశాలాంధ్ర - భీమవరం :** విద్యలో రాణించినప్పుడు భవిష్యత్తు బంగారు బాట అవుతుందని తద్వారా దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించవచ్చునని భీమవరం రిజర్వుడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు అన్నారు. గురువారం భీమవరం హెచ్.డి.ఎఫ్.సి లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో ఇంటర్-2024 ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన భీమవరం విద్యార్థిని దేవబర్కిన ప్రతిభను సన్మానించి హెచ్.డి.ఎఫ్.సి లైఫ్ ఇన్సూరెన్స్ స్మార్ట్ స్టూడెంటు అవార్డును భీమవరం రిజర్వడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు. గౌరవఅతిథిగా విచ్చేసిన విశ్రాంతి ఆధ్యాపకులు నడింపల్లి వెంకట సుబ్బరాజు దేవబర్కిన ప్రతిభను దుశ్శాలువతో సన్మానించి, మెమెంటోను అందజేయగా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పొట్టి బాబ్జి రెండు వేల రూపాయలు నగదు పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని తద్వారా దేనినైనా సాధించ వచ్చునని అన్నారు. మేము చదువుకునే రోజులలో ఎన్నో కష్టాలు పడ్డామని, ఇప్పుడు ఎన్నో అవకాశాలు ఉన్నాయని అవి అందుపుచ్చుకుని విద్యార్థి దశ నుండే కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదిగి దేశం, రాష్ట్రంతో పాటు పుట్టిన గ్రామానికి మంచి సేవలు అందించాలని కె.వెంకట్రావు కోరారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ అసోసియేట్ సర్కిల్ మేనేజరు మేరుగు రాజేష్ మాట్లాడుతూ బాగా చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతిభ అవార్డులను అందజేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఈరోజు దేవబర్కిన ప్రతిభకు ప్రతిభా అవార్డును హెచ్.డి.ఎఫ్.సి లైఫ్ ఇన్సూరెన్స్ తరపున అందజేయడం జరిగిందన్నారు. ఉన్నత చదువులో మరింత ప్రతిభ సాధించి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లి, దండ్రులకు మంచి పేరు తేవాలని యం.రాజేష్ కోరారు. కార్యక్రమంలో విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు పొట్టి బాబ్జి, విశ్రాంతి ఆధ్యాపకులు నడింపల్లి వెంకట సుబ్బరాజు, హెచ్ డి ఎఫ్ సి లైఫ్ అసోసియేట్ సర్కిల్ మేనేజరు మేరుగు రాజేష్, విద్యార్థిని తండ్రి దేవపర్చని రాజేష్, రిటైర్డ్ ఎంఈఓ దండు సీతారామరాజు, హెచ్డిఎఫ్సి లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల స్ట్రాంగు రూమ్‌లు, కౌంటింగు కేంద్రాల పరిశీలన

**విశాలాంధ్ర - భీమవరం:** సాధారణ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సోమిత్ కుమార్ పరిశీలించారు. గురువారం స్థానిక డాక్టరు బి.వి.రాజు ఫౌండేషన్ బి.సీతా పాలిటెక్నిక్ కాలేజీలో ఆచంట నియోజకవర్గం సంబంధించి స్ట్రాంగు రూమ్‌లు, కౌంటింగు కేంద్రాలు, రిసెప్షన్ సెంటరును పరిశీలించి, అధికార్లకు జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేశారు. పోలింగు ఏజెంట్లు వచ్చే మార్గం, చుట్టు ప్రక్కల శాంతి భద్రత పరిరక్షణ చర్యలు గురించి జిల్లా కలెక్టరు అరా తీసారు. బస్సు రూట్లు, వాహన పార్కింగు, పోలింగు సామాగ్రిని తీసుకునే స్టాల్స్, బ్యాలెట్ బాక్సులు, ఈవిఎంలు భద్రపరచు స్ట్రాంగు రూమ్ లు, మైక్రో అబ్జర్వర్లు వేచివుండు గదులు, భోజన స్టాల్స్, కౌంంగు హాలులో సిసి కెమేరాల ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్స్ కౌంటింగు హాలు, కౌంటింగ్ హాలులో ఆర్వోలువుండు స్థలం, రిజల్ట్ బోర్డు ఏర్పాటు, పోలీస్ కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను యుద్ధప్రాదిపతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పోలింగు ముగిసిన తదుపరి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి వారికి కేటాయించి స్ట్రాంగు రూమ్‌లకు ఎన్నికల సంఘం నియమ నిబంధనలను అనుసరించి, ప్రోటోకాల్ ప్రకారం పూర్తి భద్రతతో చేర్చాలన్నారు. ఆయా నియోజక వర్గాల స్ట్రాంగు రూమ్ లకు తరలింపు చేసేందుకు ముందుగానే రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లు స్ట్రాంగు రూమ్‌కు చేరుకోగానే ముందుగా రిసెప్షన్ సెంటరుకు అప్పజెప్పాలని అక్కడ ఈవియంలు భద్రపరచు మ్యాప్ ప్రకారం ఆర్వో సూచనల ప్రకారం స్ట్రాంగు రూమ్‌లో భద్రపరచడం జరుగుతుందని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టరు ఆచంట నియోజకవర్గం ఆర్వో వి.స్వామి నాయుడు, తహశీల్దారు ఐ.పి.శెట్టి, ఎలక్షన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు!

**విశాలాంధ్ర - నల్లజర్ల :** గోపాలపురం నియోజకవర్గం లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ హెూం మినిస్టర్ తానేటి వనిత ఘోర పరాజయం పాలవుతుందని అందిన సర్వే ప్రకారం వైసిపి అల్లరి మోకలతో టిడిపి నాయకుల ఇంటి వద్ద దాడులు చేయిస్తే తిరుగుబాటు చేయడం తప్పదని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు స్పష్టం చేశారు. బుధవారం నాడు ఆయన ఇంటి వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేకంగా మాట్లాడారు.తమ కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు భారీ మెజారిటీతో సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించబోతున్నాడన్న అక్కసుతో వైసిపి నాయకులు కార్యకర్తలు దాడులకు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు. తమ కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని ముళ్లపూడి బాపిరాజు తేల్చి చెప్పారు. ఏ పార్టీ వారైనా ప్రచారం హుషారుతో చేసుకోవచ్చని తామేమి అడ్డుపడిన దాఖలాలు లేవని చెప్పారు. కానీ రాత్రి 10 గంటల దాటిన తర్వాత టిడిపి నాయకుల ఇంటిముందు చెక్కర్లు కొడుతూ రెచ్చగొట్టే ధోరణికి పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. తమ కార్యకర్తను తల పగలకొట్టడం ఒక వంతు అయితే అక్రమంగా తనపై, తమ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరాజు పై వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత కేసులు పెట్టడం దారుణం అన్నారు. తమ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరాజు వారించాడే తప్ప గొడవ చేయలేదన్నారు. ఎటువంటి సంబంధం లేని తమ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరాజు పై ఎలా అక్రమ కేసు పెడతారని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులాల మధ్య చిచ్చుపెట్టి మతాల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. హెూమ్ మినిస్టర్ పై దాడి చేయకుండా చేశామని కేసు పెట్టిన వనితమ్మ దేవుడు పై ప్రమాణం చేసి తాను పెట్టిన కేసు నిజమని చెప్పగలరా? అని ముళ్లపూడి ప్రశ్నించారు. అటు రాష్ట్రంలో కూటమి విజయ సాధించబోతుందని ఇటు గోపాలపురంలో తమ కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు భారీ మెజారిటీతో గెలుపొందబోతున్నాడని స్పష్టం చేశారు. మీరు చేసినట్టు తాము తిరిగి చేయలేమని టిడిపి పార్టీ క్రమశిక్షణ బాధ్యత గల పార్టీ అన్నారు.

**రౌడీ ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం - టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులపై అనేక రకాలుగా దాడులు చేసి రాష్ట్రంలో రౌడీ రాజ్యాన్ని తెచ్చారంటే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరాజు పేర్కొన్నారు. ముందు నుంచే వైసిపి చేసే నీచ రాజకీయాలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తూ వచ్చామని అయినా వైసిపి మూకలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా పోలీసులు నిర్లక్ష్యం వహించడంలో

# మోసపూరిత హామీలతో భరత్ రామ్ మేనిఫెస్టో

**విశాలాంధ్ర - రాజమహేంద్రవరం :** కేవలం తన పబ్లిసిటీ కోసం ముందస్తు ప్రణాళిక లేకుండా రాజమండ్రి ఎంపీ, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ చేసిన అనాలోచిత పనుల వల్ల రాజమండ్రి నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ లిఅనుశ్రీ సత్యనారాయణలి మండిపడ్డారు. గురువారం స్థానిక సాయి కృష్ణ థియేటర్ ప్రాంగణంలో ఉన్న ఆయన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టాప్ 10 పేరుతో భరత్ రామ్ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలెవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎంపీగా ఐదేళ్లు అధికారంలో ఉండి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని తెలిపారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్‌బ్యాచ్‌లకు సంబంధించిన వ్యక్తులు భరత్ చుట్టూ ఉన్న వారిలోనే అధిక శాతం ఉన్నారన్నారు. 24 గంటలూ నీటి సరఫరా చేయాలనే ఆలోచన ఈ ఐదేళ్ల కాలంలో ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వంలో మార్గాని ఎస్టేట్ ఎదురుగా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ తీసుకువచ్చిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను ఎందుకు గాలికి వదిలేసారో క్రీడాకారులకు సమాధానం చెప్పాలన్నారు. అధికారుల సంతకాలు లేకుండా దగ్గరుండి పనికిరాని పట్టాలు ఇప్పించిన భరత్ రామ్ పేదలకు ఇళ్ళు కట్టించి ఇస్తానంటే నమ్మశక్యంగా లేదన్నారు. అవినీతికి అలవాటు పడ్డ భరత్ ఇప్పుడు గోదావరి నదిపై ఘాట్‌ల అనుసంధానం పేరుతో భారీ స్కామ్‌కు స్కెచ్ వేశారన్నారు. తమ కాళ్లపై తాము నిలబడేందుకు కావలసిన వనరులను సమకూర్చడం మానేసి కొబ్బరి చెట్లు, అలోవెరాలతో అద్భుతాలు చేయిస్తానంటూ మహిళలను మాయ చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

అధికారంలోనికి రాగానే భరత్‌రామ్ అవినీతి లెక్కలన్నీ తేలుస్తామన్నామని హెచ్చరించారు. నగర వాసులకు ఇబ్బంది కలగకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు.

# ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**విశాలాంధ్ర - కాకినాడ :** కాకినాడ నగరంలో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించాలని ప్రముఖ సామాజిక వేత్త పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు కోరారు. పోలింగ్ బాట పట్టి ఓటు హక్కు వినియోగించడంలో జిల్లా కేంద్రం నూరు శాతం పోలింగ్ సాధించాలని పిలుపునిచ్చారు. ఆదివారం వరకు ప్రచార జాతా జరుగు తుందన్నారు. బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా కుల మత వర్ణ వర్గ ప్రాంతీయ తలకు తావు లేకుండా అందరికీ ఓటు హక్కు కల్పించారని పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ఒకరికి ఓటు వేసి పోలింగ్ విజయవంతం చేయాలన్నారు. పోటీలో వున్న అభ్యర్థులు నచ్చకుంటే ఇంటి వద్ద వుండి పోవాల్సిన అవసరం లేదన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలతో ఎన్నికల కమీషన్ ప్రతి పోలింగ్ బూత్ నందు ప్రతి ఇవిఎం మెషిన్‌లో ఆఖరి బటన్‌గా నోటా వుంటుందని, పోటీలో వున్న అభ్యర్థులు నచ్చకుంటే నోటాకు ఓటు వేసి ఓటరు తన ప్రతికూలతను వ్యక్తం చేయవచ్చని తెలిపారు. రాజ్యాంగ హక్కును గౌరవిస్తూ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శాతం పెంచాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో 67 శాతం మాత్రమే పోలింగ్ కాగా 33శాతం దూరంగా వుండి పోయారన్నారు. స్మార్ట్ సిటీ నుండి నూరు శాతం పోలింగ్ జరిగే విధంగా మేధావులు విజ్ఞులు విద్యావంతులు యువతీ యువకులు ప్రజాస్వామిక వాదులు ప్రజాస్వామ్య పటిష్ఠత కోసం పోలింగ్ కేంద్రాలకు తరలి రావాలని సంఘం కోరింది. జగన్నాథపురం సూర్యనారాయణపురం, కచేరీ పేట, బ్యాంకు పేట, గాంధీ నగర్, రామారావు పేట, రేచర్ల పేట, రామకృష్ణా రావుపేట, సాలిపేట, సూర్యారావు పేట, పేర్రాజు పేట, శాంతి నగర్, ఎల్‌బి నగర్, కొండయ్య పాలెం, పర్లో పేట, దుమ్ముల పేట, సంజయ్ నగర్, శశికాంత్ నగర్, కమ్మ బుచ్చమ్మ సెంటర్, శంతనపురి కోలనీ, ఏటిమోగ, నాగరాజు పేట, ఎంఎస్ఎన్ చార్టీస్, పద్మనాభ నగర్, రణదీప్ నగర్, నేతాజీ పార్కు, రెల్లిపేట, అన్నమ్మ ఘాటీ, బాపూజీ నగర్, శేషబ్ గల్లీ, సత్యప్రసన్న నగర్, శ్రీవిద్యా కాలనీ, నూకాలమ్మ మాన్యం, రెవిన్యూ కాలనీ, పాత బస్ స్టాండ్, వేంకటేశ్వర కాలనీ, బర్మా కాలనీ, శ్రీరామ్ నగర్, విద్యుత్ నగర్, మహాలక్ష్మి నగర్, పరదేశమ్మ పేట, ఫ్రేజర్ పేట, ప్రతాప్ నగర్, అచ్యుతాపురం, పోస్టల్ కాలనీ, సురేష్ నగర్, సిద్ధార్థ నగర్, పూలే కాలనీ, మల్లయ్య అగ్రహారం, పోర్టు ఏరియా ప్రాంతాల్లో వేసవి ఎండలను లెక్క చేయకుండా విస్తృత ప్రచారం చేసారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు నూకరాజు, సుబ్బారావు, కుమార్, సరగడ రాంబాబు, కిరణ్, ముత్యాలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాకు ఓటేస్తే మీ భూములు కొట్టేస్తారు

**విశాలాంధ్ర - మండవల్లి :** ప్రజలు వైకాపాకు ఓటేస్తే మీ భూములే కొట్టేస్తారని గుడివాడ చిట్టిబాబు ఆరోపించారు. మండవల్లి గ్రామం 40వ బూత్‌లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలు చేస్తే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని విమర్శించారు. వైకాపాకు ఓటేయాలని తప్పుడు నిర్ణయంతో మీ తలలు తాకట్టు పెట్టొద్దని హితవు పలికారు. పేదల భూములు కబ్జా చేస్తున్నా వైకాపా నేతలకు కొత్త చట్టంతో భూములు దోపిడీ మరింత సులువుగా మారుతుందన్నారు. రైతుల సంక్షేమానికి తెదేపా అన్నదాత పథకం ద్వారా ఏటా రూ.20 వేలు ఆర్థికసాయం అందిస్తుందని వివరించారు. గొట్టుముక్కల సత్యనారాయణ రాజు, అమలాపురం ప్రసాద్ రాజు, యార్లగడ్డ శంకర్, గుడివాడ బాలాజీ, గుడివాడ శివ, వీరవల్లి శివయ్య, పడమటి గణేష్, యార్లగడ్డ నెహ్రూ, నల్లమోతు పాండురంగారావు, ఉషా సాయి, గుడివాడ తేజ, కట్ట గోపి, తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కలిదిండిలో వేణుగోపాల్ ప్రచారం

**విశాలాంధ్ర - కలిదిండి :** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కామినేని తనయుడు వేణుగోపాల్ కలిదిండిలో ప్రచారం నిర్వహించారు. గురువారం కలిదిండి గ్రామంలో టిడిపి పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు తో కలిసి మాజీ మంత్రి ఎన్డీఏ కుటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కు కమలం గుర్తుపై ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్ట. మహేష్ కుమార్ యాదవ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోకల. జోగిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని. శ్రీనివాస చౌదరి, మాజీ జెడ్పిటిసి నున్న. రమాదేవి, మాజీ ఎంపీపీ బండి. విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ లంక. రత్తయ్య, జనసేన పార్టీ నాయకులు నల్లగోపుల. చలపతి, బిజెపి నాయకులు చిట్టూరి. రవీంద్ర, చక్క జగన్, టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై ముగ్గుల పోటీలు

**విశాలాంధ్ర - ఏలూరు :** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగం అనే అంశంపై మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్వీప్ నోడల్ అధికారి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ తెలిపారు. గురువారం జిల్లా అధికారుల బృందం ఏలూరు సెయింట్ థెరిసా మహిళా డిగ్రీ కళాశాలలో స్థల పరిశీలన చేసి ఓటు హక్కు వినియోగంపై మహిళలకు ముగ్గుల పోటీలపై ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచాలనే లక్ష్యంతో ఓటర్లలో చైతన్యం పెంచే దిశగా అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించామన్నారు. దానిలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వారి ఆదేశాలతో మే, 11వ తేదీ శనివారం ఉదయం 9.00 గంటల నుండి 11 గంటల వరకు సెయింట్ థెరిసా మహిళా డిగ్రీ కాలేజీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ముందుగా 9849903321 ఫోన్ నంబరుకు కాల్ చేసి పేరు, వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పోటీలో గెలిచిన వారికీ ప్రథమ బహుమతిగా రూ. 20 వేలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.15 వేలు, రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహం జిల్లా కలెక్టర్ వారి చేతుల మీద ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పోటీల్లో పాల్గొను వారు రంగులు, సామాగ్రి వగైరా వారే సమకూర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ పిడి డా. ఆర్. విజయ్ రాజు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మోటార్ బైక్ ర్యాలీ

**విశాలాంధ్ర - తాళ్ళపూడి :** తాళ్ళపూడి మండలం గజ్జరం గ్రామంలో టీడీపీ జనసేన బిజెపి కూటమి అధ్వర్యంలో భారీ మోటార్ బైక్ ర్యాలీతో కూడిన ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. గజ్జరం గ్రామానికి వచ్చిన ముప్పిడికి టీడీపీ నాయకులు కాకర్ల వంశీ, మద్దుకూరి అబ్బులు, కొర్లపాటి లక్ష్మణరావు అనే దత్తుడు, గన్నిన సత్తిబాబు, కోవ్వూరు అభ్యర్థి ముప్పిడి వెంకటేస్వరరావుకు ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన వైకాపా దళిత నాయకుడు కోప్పాక గోపి తన అనుచరులతో ముప్పిడి, యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య సమక్షంలో టీడీపీలో చేరగా వారికి పసుపు కండువా ను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోటార్ బైక్ ర్యాలీతో ప్రచార వాహనం పై గ్రామంలో పర్యటించారు.కార్యక్రమంలో చంద్రాల శ్రీనివాస్, గుడ్ల పోసిబాబు, పూలపల్లి నాగరాజు, పెదవేగి బాలాజీ, బాలకృష్ణ, బొత్తా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగిన వైసిపి ప్రచారం

**విశాలాంధ్ర - రాజానగరం, సీతానగరం :** వైసిపి అధికారంలోకి వచ్చిన గ్రామాలు అభివృద్ధి చెందాయని, నియోజకవర్గ అసెంబ్లీ వైసిపి అభ్యర్థి జక్కంపూడి రాజా ఇంద్ర వందిత్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో బాగంగా దివాన్ చెరువు, శ్రీరాంపురం, రఘునాథపురం, భూపాలపట్నం తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గెలిచి రాజానగరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. బ్యాలెట్ పేపర్లో ఒకటో నంబర్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక నాయకులు గజమాలలు వేసి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, షర్మిల రెడ్డి,పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద,ఎంపీపీ మాండరపు వీర్రాజు, జడ్పిటిసి సభ్యులు వసంశెట్టి పెద్ద వెంకన్న,వైసిపి నాయకులు గంగిశెట్టి సోమేశ్వరావు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం

**విశాలాంధ్ర - ముమ్మిడివరం :** ముమ్మిడివరం పట్టణంలో విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశం కోనసీమ జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు తాళాబత్తుల అప్పలాచార్యులు చినబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీల్లో భాగంగా చట్టసభల్లో ఎమ్మెల్సీ ఇస్తానని మంగళ సూత్రాలు మెట్టెలు తయారు చేసే హక్కు 45 సంవత్సరాలకే పెన్షన్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ నిధులు ఇస్తానని మాట ఇచ్చి తప్పిన జగన్ ప్రభుత్వాన్ని ఓడించి విశ్వబ్రాహ్మణులు ఐక్యతతో ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేయుచున్న ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌ని సైకిల్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని టిడిపి యువ నాయకులు దాట్ల పృథ్వీరాజ్ కోరారు. అనంతరం కట్టా శ్రీనివాస్‌కి పృథ్వీరాజ్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తాడి నరసింహారావు, విల్లా వీరస్వామి నాయుడు, ఆవుపాటి వేణుగోపాలకృష్ణ, నలమాటి నాగబాబు, కొండలరావు, లంక రాజు, చెల్లూరి బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.